ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

జాతీయ వార్తలు

తేదీ 08.02.2025 సమయం. 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. ఢిల్లీ శాసన సభ ఎన్నికల ఓట్ల లెక్కింపు కొనసాగుతోంది. బీజేపీ అధికార పార్టీ ఆమ్ ఆద్మీపై ఆధిక్యంలో కొనసాగుతోంది.
2. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కీలకమైన ఫ్రాన్స్, అమెరికా పర్యటన సోమవారం ప్రారంభమవుతుంది.
3. 2025-26 వరకు స్కిల్ ఇండియా కార్యక్రమానికి ప్రభుత్వం 8 వేల 800 కోట్ల రూపాయలను కేటాయించినట్లు సమాచార ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు.
4. డిజిటల్ పబ్లిక్ మౌలిక సదుపాయలపై పై శ్రీలంక రాజధాని కొలంబోలో ఏర్పాటైన బిమ్స్ టెక్ డిజిటల్ సమ్మేళనం నిన్న ప్రారంభమైంది.

----------------------

**TRENDS- 1130 HRS**

ఢిల్లీ శాసన సభ ఎన్నికల ఓట్ల లెక్కింపు కొనసాగుతోంది. మొత్తం 70 స్థానాలకు గాను 19 కేంద్రాల్లో ఓట్లు లెక్కిస్తున్నారు. 42 చోట్ల బీజేపీ, 28 చోట్ల ఆమ్ ఆద్మీ పార్టీ ఆధిక్యంలో కొనసాగుతున్నాయి.

ఉత్తర ప్రదేశ్ లోని మిల్కీపూర్ శాసన సభ స్థానం ఉప ఎన్నికలో బీజేపీ అభ్యర్థి చంద్రబాను పాశ్వాన్ 25 వేల ఓట్ల ఆధిక్యంలో ఉన్నారు.

తమిళనాడులోని ఈరోడ్-తూర్పు ఉప ఎన్నిక ఓట్ల లెక్కింపు కొనసాగుతున్నది ద్రవిడ మున్నేట్ర కజగం అభ్యర్థి చండిరా కుమార్ 13 వేల ఓట్ల ఆధిక్యంలో ఉన్నారు.

కొత్త ఢిల్లీ నియోజకవర్గంలో ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్, కాంగ్రెస్ అభ్యర్థి సందీప్ దీక్షిత్, బీజేపీ కి చెందిన పర్వేష్ సాహిబ్ సింగ్ కంటే వెనకబడి ఉన్నారు.

ఆమ్ ఆద్మీ పార్టీకి చెందిన ముఖ్యమంత్రి అతిశీ, సోమ్ నాథ్ భారతీ, సౌరభ్ భరద్వాజ్, అవద్ ఓజా తదితరులు కూడా వెనుకబడి ఉన్నారు.

**NSD**

----------------------

**FRANCE-PM VISIT**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కీలకమైన ఫ్రాన్స్, అమెరికా  పర్యటన సోమవారం నుంచి జరుగుతుంది. ప్రధానంగా కృత్రిమ మేధా, రక్షణ, వాణిజ్యం, వ్యూహాత్మక భాగస్వామ్య విషయాలపై ప్రధానమంత్రి పర్యటన దృష్టి సారిస్తుంది. పారిస్ లో జరిగే కృత్రిమ మేధా శిఖరాగ్ర సదస్సు ప్రారంభోత్సవంలో ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమాన్యువల్ మాక్రాన్ తో కలిసి అధ్యక్షత వహిస్తారు. ప్రపంచ వ్యాప్తంగా కృత్రిమ మేధా ప్రవర్తన నియామవళి, క్రమబద్ధీకరణ వ్యవస్థల గురించి ఈ  సదస్సులో చర్చలు జరగనున్నాయి. ఫ్రాన్స్ పర్యటనలో ప్రధానమంత్రి రక్షణ సహకారం, ఆర్థిక అంశాలపైన ఒప్పందాలు కుదుర్చుకోనున్నారు. మొదటి ప్రపంచ యుద్ధ కాలంలో అమరులైన భారత సైనికుల స్మారక స్థలం ఫ్రాన్స్ లోని మజర్గస్ ను ప్రధాన మంత్రి

నరేంద్ర మోదీ సందర్శిస్తారు. భారత్, ఫ్రాన్స్ ల మధ్య దౌత్య సంబంధాలను పెంపొందించేందుకు కొత్త భారత, కాన్సులేట్ ను నరేంద్ర మోదీ  ప్రారంభిస్తారు. ఫ్రాన్స్ నుంచి ప్రధానమంత్రి వాషింగ్టన్ వెళ్తారు. ట్రంప్ రెండో పర్యాయం దేశ అధ్యక్షుడైన తర్వాత మొదటి సారిగా మోదీ ట్రంప్ తో సమావేశం కానున్నారు. భారత్, అమెరికా దేశాల మధ్య వలస అంశాలు, వలస సమస్యల పట్ల మానవత దృక్పథం తదితర అంశాలపైన చర్చలతో పాటు వాణిజ్యం, రక్షణ సహకారం పై ద్వైపాక్షిక చర్చలు జరుగుతాయని మా విలేకరి తెలియజేస్తున్నారు.

**NSD**

-----------------

**REV. CABINET BRIEFING**

2025-26 వరకు స్కిల్ ఇండియా కార్యక్రమానికి ప్రభుత్వం 8 వేల 800 కోట్ల రూపాయలను కేటాయించిందని సమాచార ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. డిమాండ్ ఆధారిత నైపుణ్యాభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి సారించిందని, కన్వర్జెన్స్, నాణ్యత మెరుగుదలకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు మంత్రి చెప్పారు.

**------------బైట్ అశ్విని వైష్ణవ్-----------**

జాతీయ సఫాయ్ కరంచారి కమిషన్ పదవీకాలాన్ని 2028 మార్చి 31 వరకు మూడు సంవత్సరాల పాటు పొడిగిస్తూ ప్రభుత్వం ఆమోదం తెలిపిందని వైష్ణవ్ వెల్లడించారు. రైల్వే కార్యకలాపాలలో సామర్థ్యాన్ని పెంచే విధంగా సౌత్ కోస్ట్ సర్వీస్ జోన్‌కు పోస్ట్ ఫ్యాక్టో ఆమోదం లభించిందని మంత్రి తెలియజేశారు.

**NSD**

----------------

**MORN. SRI LANKA-BIMSTEC**

డిజిటల్ పబ్లిక్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ పై శ్రీలంక రాజధాని కొలంబోలో ఏర్పాటైన బిమ్స్ టెక్ డిజిటల్ సమ్మేళనం నిన్న ప్రారంభమైంది. రెండు రోజుల పాటు జరిగే ఈ సమ్మేళనాన్ని అక్కడి భారత దౌత్యవేత్త సంతోష్ ఝా బిమ్స్ టెక్ ప్రధాన కార్యదర్శి ఇంద్రమణి పాండే సమక్షంలో ప్రారంభించారు. శ్రీలంక ప్రభుత్వ ఉప మంత్రులు ఎరంగ వీరరత్నే, చతురంగ అభేసింగే కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు. డిజిటల్ ఎకానమీ రంగాల్లోని ప్రముఖ నిపుణులు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రసంగాలు చేస్తారు. సంతోష్ ఝా ఈ సందర్భంగా మాట్లాడుతూ... జామ్ ట్రినిటీని వినియోగించుకుంటూ డిజిటల్ మౌలిక సదుపాయాలను పటిష్ట పరిచేందుకు గత దశాబ్ద కాలంగా మన దేశం సాగించిన కృషి వివరించారు. బీమ్స్ టెక్ సభ్య దేశాల మధ్య డిజిటల్ టెక్నాలజీకి సంబంధించిన పరిజ్ఞానాన్ని పంచడంలో జరుగుతున్న కృషిని గురించి శ్రీలంక పరిశ్రమల అభివృద్ధి శాఖ ఉప మంత్రి వివరించారు.

**NSD**

------------------------

**BANGLADESH: AWAMI LEAGUE**

బంగ్లాదేశ్ లో ఘాజీపూర్ లో గత రాత్రి అవామీ లీగ్ కు సంబంధించిన నివాసాలు, సంస్థలపై 14 మంది విచాక్షణ రహిత ధ్వంసానికి పూనుకున్నారు. మాజీ విముక్తి పోరాట వ్యవహారాల శాఖ మంత్రి ముజమ్మెల్ హక్ నివాసంపై ఆందోళనకారులు చేస్తున్న దాడిని అవామీ లీగ్ శ్రేణులు అడ్డుకున్నారు. గత రాత్రి 9 గంటల ప్రాంతంలో కోపోద్రిక్తులైన విద్యార్థులు, ప్రజలు హక్ నివాసంపై దాడి చేశారని ప్రోతం అలో వార్తా పత్రిక తెలిపింది. స్థానిక మంత్రి నివాసంపైన, స్థానికులపైన దాడి

విషయంపై మసీద్ దగ్గర మెగా ఫోన్ పట్టుకుని ప్రకటన చేస్తూ  సహాయం చేసేందుకు రావల్సిందిగా ప్రజలను కోరారు. దాంతో స్థానికులు దాడిని తీవ్రంగా ప్రతిఘటించారు. మూకపై ప్రతిదాడికి దిగారు. సైన్యం కొద్దిసేపటికి అక్కడికి చేరుకుని గాయపడిన వారిని ఆసుపత్రులకు తరలించే చర్యలు చేపట్టింది.

**NSD**

------------------------

**US -CITIZENSHIP**

అమెరికాలో సియాటిల్‌లోని న్యాయస్థానం ఉత్తర్వులతో అక్కడ వీసాలపై నివసిస్తున్న గ్రీన్ కార్డుల కోసం ఎదురుచూస్తున్న భారతీయ విద్యార్థులు, నిపుణులకు పెద్ద ఉపశమనం కలిగింది. ఆ దేశంలో జన్మతః పౌరసత్వాన్ని రద్దు చేయాలన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కార్యనిర్వాహక ఉత్తర్వును సియాటిల్ ఫెడరల్ న్యాయమూర్తి అడ్డుకున్నారు. ట్రంప్ ఉత్తర్వును తీవ్రంగా విమర్శిస్తూ న్యాయమూర్తి, రాజ్యాంగంతో "విధానపరమైన ఆటలు" ఆడటానికి ట్రంప్ చట్ట నియమాలను విస్మరిస్తున్నారని అన్నారు.  ఆ దేశంలో వలసల అణిచివేతలో భాగంగా అమెరికా చట్టాన్ని మార్చడానికి అధ్యక్షుడు ట్రంప్ చేస్తున్న ప్రయత్నాలకు మేరీల్యాండ్‌లోని ఒక ఫెడరల్ న్యాయమూర్తి మొదటి అడ్డుకట్ట వేశారు.

**NSD**

------------------------

**US-LEBANON**

దక్షిణ లెబనాన్ నుండి ఇజ్రాయెల్ దళాల ఉపసంహరణను పూర్తి చేయడానికి ఫిబ్రవరి 18 వరకు ఉన్న గడువుకు అమెరికా కట్టుబడి ఉందని మధ్య ప్రాచ్య అమెరికా డిప్యూటీ ప్రత్యేక రాయబారి మోర్గాన్ ఓర్టగస్ పునరుద్ఘాటించారు. బీరుట్‌లో లెబనీస్ అధ్యక్షుడు జోసెఫ్ ఔన్‌తో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. అనుకున్న సమయానికి ఇజ్రాయెల్ దళాల ఉపసంహరణ పూర్తి అవుతుందని చెప్పారు. సంస్కరణలకు కొత్త లెబనీస్ ప్రభుత్వం కట్టుబడి ఉండాలని, వాటి నుంచి హిజ్బుల్లాను మినహాయించాలని కూడా ఓర్టగస్ డిమాండ్ చేశారు. ఇజ్రాయెల్ దళాలు తిరిగి వెళ్లే చోట లెబనీస్ సైన్యాన్ని మోహరించడానికి తాము సిద్ధంగా ఉన్నామని లెబనీస్ అధ్యక్షుడు జోసెఫ్ ఔన్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

**NSD**

-----------------

**TRIPURA- SKILL DEVELOPMENT**

త్రిపుర రాజధాని అగర్తలలో ఏర్పాటు చేసిన నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి మాణిక్ సహా ప్రారంభించారు. త్రిపుర ఇన్ స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ పాఠశాలలు, కళాశాలలకు చెందిన సుమారు 80 వేల మందికి వివిధ అంశాల్లో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు.

**NSD**

--------------------

**BANGLADESHI-IMMIGRANTS ARRESTED**

అధికారిక పత్రాలేవి లేకుండా మన దేశంలో నివసిస్తున్నారనే ఆరోపణలపై నలుగురు మహిళలతో సహా ఏడు మంది బంగ్లాదేశ్ జాతీయులను ముంబైలో అరెస్టు చేశారు. గత ఐదేళ్లుగా ముంబైలోని మహుల్, చెంబూర్ లలో వారు నివసిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. తాము బంగ్లాదేశీయులమని 2020 మార్చి నుంచి తగిన పత్రాలు ఏవి లేకుండానే ఇక్కడ ఉన్నామని వారు అంగీకరించినట్లు ఆర్పీఎఫ్ పోలీసు స్టేషన్ అధికారి ఒకరు తెలిపారు. సంబంధిత చట్టాల కింద వారిపై కేసు నమోదు చేశామని తదుపరి విచారణ కొనసాగుతుందని పేర్కొన్నారు.

**NSD**

---------------------

**MK::CR** **MP-II**

**8.2.2025**

**FRANCE-PM VISIT**

Prime Minister Narendra Modi is set to embark on a crucial visit to France and the United States from Monday, focusing on artificial intelligence, defense, trade, and strategic partnerships. In Paris, he will co-chair the AI Action Summit with French President Emmanuel Macron, where discussions will center on ethical AI governance and global regulatory frameworks. Defense cooperation, and economic ties will also be high on the agenda. A special visit to Marseille will see the Prime Minister paying tribute to Indian soldiers in Mazargues War Cemetery, who fought in World War I and inaugurating a new Indian consulate to deepen diplomatic outreach.

From France, the Prime Minister will head to Washington for his first meeting with US President Donald Trump since his second-term inauguration in January this year. Our correspondent reports that the bilateral talks will cover trade, defense collaboration, and the immigration issues, with India expected to push for a more structured and humane approach to immigration concerns.

***RAJADURAI, AKASHVANI NEWS, PARIS.***

**RAJADURAI/ PARIS/ MAIL/ 0640**

**MK MP-II**
**8.2.2025**
**MORN. SRI LANKA-BIMSTEC**

A two-day long BIMSTEC digital conclave has kicked off in Colombo with the theme building digital public infrastructure for shared prosperity. The event was inaugurated in presence of High Commissioner of India to Sri Lanka Santosh Jha, Secretary General of BIMSTEC Indra Mani Pandey, Deputy Ministers in Government of Sri Lanka, Eranga Weeraratne and Chathuranga Abeysinghe.

The conclave includes panel discussions in which eminent leaders and experts from Digital Economy sectors from the region shared their insights. Speaking at the event, Mr. Jha highlighted India's journey over the last decade in strengthening digital infrastructure using JAM trinity and the benefit it has provided to the citizens. On the occasion, Sri Lanka's Deputy Minister for Industry and Entrepreneurship Development emphasised the role of BIMSTEC in sharing knowledge and technology between member states. Meanwhile Deputy Minister for Digital Economy, Eranga Weeraratne took the opportunity to speak on the launch of Govpay, Sri Lanka's digital payment platform for accessing government services.

Today, the conclave will feature discussions on varied topics including Digital identity for social and financial inclusion, digital payments and digital health among several others.

Bay of Bengal Initiative for Multi-Sectoral Technical and Economic Cooperation is an international organization that promotes economic cooperation between seven countries in South and Southeast Asia.

**<><> Dr. Ahmed Muyeen Farooqi/cb/0525HRS**

**MK MP-I 8.2.2025**
**BANGLADESHI-IMMIGRANTS ARRESTED**

In Mumbai, seven Bangladeshi nationals, including four women have been arrested for allegedly staying in the country without valid documents. According to a police official, they had been residing in Mahul, Chembur, for almost five years. The RCF police station official said, the accused admitted that they are from Bangladesh and had been staying there

without valid documents since March 2020. He further stated that they have been charged under relevant acts and that further investigation into the case is underway.

**<><>ANKITA/SHAILAJA//CB/0448HRS**

**MK MP-II**
**8.2.2025**
**US -CITIZENSHIP**

In a big relief for Indian students and professionals living in the United States on visas and awaiting green cards, a federal judge in Seattle has indefinitely blocked US President Donald Trump's executive order that seeks to end birthright citizenship. Slamming the order, the court reportedly said Mr Trump is trying to skirt the rule of law to play "policy games" with the Constitution. US District Judge John Coughenour's preliminary injunction is the second major legal blow to US President Trump's efforts to alter the US law as part of a broader immigration crackdown after a federal judge in Maryland issued a similar ruling.
The judge noted that the Constitution is not something with which the government can play policy games .He emphasized If the government wants to change the exceptional American grant of birthright citizenship, it needs to amend the Constitution itself.

**REETU/ IANS/0643HRS**

**S N DAS::MS NP- II 07.02.2025**

**US-LEBANON**

US Deputy Special Envoy for Middle East Morgan Ortagus reaffirmed today the United States' commitment to the February 18 deadline for Israeli forces to complete their withdrawal from southern Lebanon. During her meeting with Lebanese President Joseph Aoun in Beirut, Ms Ortagus

emphasised that Israeli forces will meet the deadline and complete their withdrawal from southern Lebanon. She also demanded that the new Lebanese government must remain committed to reform and ensure Hezbollah is excluded from it. Lebanese President Joseph Aoun also confirmed that the Lebanese army is ready to be deployed to the areas from which Israeli forces will withdraw.

**<><>SSB/IANS/0230 HRS**

**KGS/VISHNU:KAMAL ELECTION ROUND UP 08.02.2025**

**TRENDS- 1130 HRS**

Trends are now available for all 70 seats of Deljhi NCT Assembly Election, for which counting of votes is underway at 19 centres. BJP is leading at **42** seats while Aam Aadami Party is leading on **28** seats.

**In by-election for Milkipur assemby constituency in Uttar Pradesh, BJP's Chandrabhanu Paswan is leading by over 25 thousand votes.**

**Counting of votes for by-election in Erode (East) assembly constituency in Tamil Nadu is in progress. Chandirakumar V. C. of Dravida Munnetra Kazhagam is leading by over 13 thousand votes.**

**In Delhi NCT, AAP Chief Arvind Kejriwal and Congress' Sandeep Dikshit are trailing in New Delhi constituency to their nearest BJP candidate, Parvesh Sahib Singh.**

**Other prominent AAP leaders who are trailing include Chief Minister Atishi, Somnath Bharti, Saurabh Bharadwaj and Awadh Ojha.**

Atishi is trailing in Kalkaji constituency where Ramesh Bidhuri of BJP is leading.

BJP's Mohan Singh Bisht is leading by over 41 thousand votes in Mustafabad constituency.

Senior BJP leader and three time MLA from Vishwas Nagar, Om Prakash Sharma is leading in the seat by over 15 thousand votes.

Ajay Mahawar of BJP is maintaining a lead of nearly 15 thousand votes in Ghonda.

AAP leader Gopal Rai is leading in Babarpur constituency by over 20 thousand votes to his nearest rival.

AAP's Prem Chauhan is maintaining a lead of over 19 thousand in Deoli.

Senior AAP leader and former Deputy CM Manish Sisodia is leading in Jangpura constituency.

Ravi Negi of BJP is leading from the Patparganj constituency by nearly 13 thousand votes, AAP's Awadh Ojha is trailing.

Saurabh Bharadwaj of AAP is trailing in Greater Kailash constituency.

**<><><> KGS/VISHNU/ANUPAM/WHATSAPP/ELECTION DESK/1130 HRS**

**MK MP-I 8.2.2025**

**TRIPURA- SKILL DEVELOPMENT**

Tripura Chief Minister Manik Saha launched the 'Skill Uday Tongai' skill development training programme at the Tripura Institute of Technology in Agartala yesterday. He said that the training programme has been launched to empower around 80,000 school and college students. The Chief Minister informed that he has taken several other initiatives, including the State MIS Portal, a Career Guidance Programme for 70,000 girl students from 983 schools, the NSDC Programme for 7,000 college students, and the English Employability and Entrepreneurship programme.<><>

**REETU/NET/0550HTRS**

**GAURAV :: MADHVI DP-II**

**08.02.2025**

**REV. BANGLADESH: AWAMI LEAGUE**

In Bangladesh, a violent clash erupted when mobs attempted to vandalize former minister Mozammel Haque’s residence in Gazipur. Fueled by anger, students and locals barged in, wrecking the house. A nearby mosque’s megaphone blared an urgent call for help, alerting the community. Local residents, angered by the attack, fought back, beating several vandals. Soon, army personnel arrived, rescuing the injured and transporting them to the hospital. This marked the first time in three days the mob faced resistance. Meanwhile, Transparency International criticized the government’s inaction, warning of the crisis’s threat to Bangladesh’s stability and democratic transition.

**ENC/NAVALSANG PARMAR/ PBSC DHAKA/ MAIL/ 1208 HRS**